# సంతృప్తి

సూర్యుడికి జన్మమివ్వటానికి పూర్వాబరం పురిటి నొప్పులతో బాధపడుతోంది.

141 అప్ కోరమేండల్ ఎక్స్‌ప్రెస్‌కి క్లియరెన్స్ ఇచ్చే హడావిడిలో తిరుగుతున్న స్టేషన్ మాస్టరు, ప్లాట్‌ఫామ్ స్తంభానికి జారబడి కూర్చున్న అప్పల కొండని చూసి ఆగిపోయాడు. అప్పలకొండ స్టేషన్ కళాసీ, చాలా దిగులుగా కనబడింది అతని మొహం, నిండు గర్భిణి అయిన అతని భార్య దగ్గరలోనే ప్లాటు ఫాం మీద పడుకుని వుంది.

"కొంప మునిగి పోయిందండి బాబుగారు". స్టేషన్ మాస్టర్ని చూసి భోరుమని ఏడ్చాడు అప్పలకొండ. " దీని కడుపులోని బిడ్డ అడ్డం తిరిగిందట, కడుపు కొయ్యాలట."

"మరి యిక్కడ వుండిపోయావేంటీ?"

"పాసింజరు బండి గురించండి. కార్లో తీసికెళ్ళ కూడదట."

మరో మూడు గంటలకి గాని పాసింజరు రాదు. వచ్చినా ఆ బండి బెజవాడ చేరుకోనేదెప్పుడో...

మెడలోని ఏసుక్రీస్తు శిలువని కళ్ళకద్దుకొని రూమ్‌లోకి నడిచాడు స్టేషన్ మాస్టరు. ఆ రెండు ప్రాణాలని ఆ ప్రభువే కాపాడాలి అని అనుకున్నాడు.

సీటులో కూర్చున్నా కూర్చే బుద్ధి పుట్టలేదు అతనికి. అప్పలకొండ బెజవాడ చేరటం ఆలస్యమైతే.

అప్పలకొండ చాలా మంచివాడు, స్నేహశీలి. అడగకుండానే ఎవరికైనా సహాయం చేస్తాడు. మరి అతనికి ఈ బాధేమిటి.

అతని మనసులోని ఆలోచనలలో చీకటి పొరలు మెల మెల్లిగా తొలగిపోయాయి.

"రెడ్ సిగ్నల్ చూసిన 141 అఫ్ సడన్‌గా స్టేషన్‌లో ఆగింది. అప్పలకొండ,

అతని భార్యని 141 ఆఫ్‌గార్డుకి అప్పచెప్పి పచ్చ జెండా ఊపాడు స్టేషన్ మాస్టర్.

రెండు నిండు ప్రాణాలని కాపాడాననే సంతృప్తి ముందు 141 అన్ షెడ్యూల్డుగా ఆపినందుకు రాబోయే చార్జి షీటుగాని, మరో మారుమూల గ్రామనికి రాబోయే ట్రన్స్‌ఫర్‌గాని చాలా తేలికగా తోచింది అతనికి.

ఆంధ్రజ్యోతి వారపత్రిక 26-8-1988.